# స్వతంత్ర భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్త నిర్బంధ బానిస సమాజాల విముక్తి పథం

రచన : సునీల్ సహస్రబుద్దే
అనువాదం : పి.ఎస్.ఆర్. మూర్తి

**లోకవిద్య జనాందోళన**
10-100, న్యూ గడ్డిఅన్నారం, సరూర్‌నగర్, హైదరాబాద్-500 060

## 4. తత్వం : ఒక సామాజిక శక్తి

ప్రపంచీకరణ ప్రబలుతున్న సమయంలో పెట్టుబడిదారులు, వ్యాపారులు, రాజకీయనాయకులు అంతకంతకు తీవ్రమవుతుండగా, వాటిని ఎదిరించే సంస్థలు, వ్యక్తులు రోజు రోజుకూ బలహీన మవుతున్నారు. గడచిన 50 ఏళ్ళలో దేశీయ సమాజ జ్ఞానం ఒక భావమూలంగా గానీ, శక్తిగాగానీ పరిగణించబడలేదు. అయితే 'జ్ఞానాంగా'ల గురించి సామాజిక క్రియాశీలత గురించి పైన జరిగిన చర్చ, అగారియాల పరిజ్ఞానానికి ప్రాతిపదికై వారి తాత్విక ఉద్యమానికి తొలి అడుగవుతుంది. అటువంటి తాత్విక ఉద్యమం బూటకపు మెరుపులు, గౌరవాలతో నిండిన సంపదకీ, విపణికీ, ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి ఎదురొడ్డి నిలవగలుగుతుంది. జ్ఞానమయ సమాజమనే ముసుగులో ఈ రోజు మానవ – వ్యతిరేక, సంఘ విద్రోహ, బూటకమైన, కడు దరిద్రమైన వ్యవస్థ వేళ్ళూనుకుంటోంది. దానికి ప్రతీగా నిలిపేందుకు రైతులు, వృత్తికారుల పోరాటాలు, వారి సజీవ సంప్రదాయాల జ్ఞానంతో కూడిన నూతన భావజాల ఉద్యమ అవసరం చాలా వుంది. ఇటువంటి తాత్విక ఉద్యమాలకే 'అగారియ విద్య' అనేక కోణాల్లో, మార్గాలలో దోహదపడుతుంది. ముఖ్యంగా ప్రజాహితం కోసం వచ్చే ఏ ప్రజాదృక్పథ విధానమైనా అది లోకవిద్య మీద ఆధారపడాల్సిందే. 'అగారియ-విద్య' లోకవిద్యలోని అలాంటి భాగమేకాక, ఆ నమ్మశక్యంకాని విషయాల సరసన చేరుతుంది.

– సునీల్ సహస్రబుద్దే, లోకవిద్యజనాందోళన, వారణాసి

అనువాదం: పి.ఎస్.ఆర్. మూర్తి

**మన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హైదరాబాద్‌తోపాటు ప్రతీ జిల్లా కేంద్రంలో కొలుముల్లో గడ్డపారలకీ, కత్తులకీ, సుత్తులకీ పదునుపెట్టే కమ్మర్లు అగారియ సమాజంనుంచి వచ్చిన వారనిపిస్తుంది.**

– లోకవిద్య ప్రపంచం

**లోకవిద్య ప్రపంచం ప్రచురణలు - 2**

**కాపీలు - 2000, వెల-రూ. 10/-**

ప్రతులకు :10-100, న్యూ గడ్డిఅన్నారం, సరూర్‌నగర్, హైదరాబాద్- 60

# స్వతంత్ర భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్త నిర్బంధ బానిస సమాజాల విముక్తి పథం

రచన : సునీల్ సహస్రబుద్దే

అనువాదం : పి.ఎస్.ఆర్. మూర్తి

**లోకవిద్య జనాందోళన**

10-100, న్యూ గడ్డిఅన్నారం, సరూర్‌నగర్, హైదరాబాద్-500 060

# కమ్మరి (అగారియ) - విద్య
# దాస్య విముక్తి తత్వంలో ఒక లంకె / సంబంధం

భూమి లోపలే కాకుండా భూమి పైనున్న రాళ్ళల్లో అనేక లోహాలు ముఖ్యంగా ఇనుము దొరుకుతుందని దాన్ని కరిగించి ఇనుమును వేరుచేసి దానితో గొడ్డళ్ళు, కత్తులు, సుత్తులు చేయటంలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో సింగ్రోలిలో పోయిన సంవత్సరం లోకవిద్య జనాందోళన సదస్సులో ప్రదర్శించడం లోకవిద్య ప్రపంచం సంపాదక మండలి ప్రత్యేక్షంగా చూడటం జరిగింది. ఈ విద్య తెలిసిన వారిని ఉత్తర భారతంలో అగారియాలని, తెలుగుప్రాంతంలో కమ్మర్లని పిలుస్తారు.

ఈ వ్యాసం అగారియ ఆదివాసీల లోహశాస్త్ర సంప్రదాయాన్ని ఒక సామాజిక - తాత్విక కోణంలో విశ్లేషించే ప్రయత్నం చేస్తుంది. ఈ వ్యాస ప్రధాన ఉద్దేశ్యం ఆధునిక శాస్త్రానికంటే భిన్నమైనటువంటి స్వదేశీ సమాజంలోని వివిధభాగాల యొక్క జ్ఞాన వ్యవస్థ మరియు జ్ఞాన సంప్రదాయాలు డిమాండ్ చేయబడిన సామాజిక మరియు జ్ఞానాన్వేషణా పరమైన ప్రమాణాల విలువల్ని పరిశోధించటమే. ఇంకా ఈ జ్ఞాన సంప్రదాయాలు ఏవిధంగా సమాజానికి బలమైన మూలాలు ఔతాయో, ఏవిధంగా సామాజిక అధికారాన్ని పొందేందుకు ప్రజాదృక్పథ తత్వాలకి సహాయకారిగా వాటి పాత్రని నిర్వర్తిస్తాయో చూడటం కూడా ఈ వ్యాస ఉద్దేశ్యం.

## 1. అగారియాలు

చత్తీస్‌ఘడ్‌లోని అగారియాలు ఈ నాగరికత యొక్క ఇనుప శాస్త్ర సాంకేతిక సంప్రదాయాన్ని సంరక్షించారు. వీరు తమ ఇంటి పరిసరాలలో ఏర్పాటు చేసుకున్న బట్టీలలో సాధారణ ఇనుప ఖనిజం, రాళ్ళ నుండి స్వచ్ఛమైన ఇనుముని తమకున్న ఉన్నతమైన కళా, శాస్త్రాలతో తయారుచేయగలిగినా, ఈ దేశంలోని, మహా సమాజంలోని భాగాలైన వీరు, అత్యంత పేదవారు మరియు అంటరానివారు. బలమైన మూలాల్ని కలిగిన వీరిని ఆధునిక సమాజం ఎలాంటి అవకాశంలేని, శక్తిహీనమైన స్థితిలో ఉంచాయో చెప్పడానికి వీరికన్నా గొప్ప ఉదాహరణ చెప్పటం కష్టం.

మాకు 1990లో అగారియాలను కలిసే అవకాశం వచ్చింది. అప్పటికి మేము, సజీవ సంప్రదాయాలు, దోపిడీలేని వ్యవస్థకి పురికొల్పే ఆలోచన-ఆచరణ మార్గాల్ని తెరిచే తొలిమెట్టు అనే విషయం మీద పరిశోధన చేస్తున్నాం. రాజకీయేతర శక్తి అనే భావన రైతు ఉద్యమాల నేపథ్యంలో ఉనికిలోకిరాగా ఇటు ఆధునిక ప్రభుత్వాలకీ, శాస్త్రాలకీ స్వతంత్రంగా, కనీసం సిద్ధాంతంలోనైనా, ఉండే జ్ఞాన రూపాలు, సామాజిక శక్తి వాటికి



అధికారులకు భయపడి వీరు ఈ పనులను తక్కువ స్థాయిలో వుంచుతారు. వారికి కావల్సిందేమిటంటే స్థానికంగా లోహీకరణానికి ప్రభుత్వ అనుమతి.

వారిలో ఆత్మ-స్థైర్యాన్ని నింపేందుకు సాంస్కృతిక పునరుజ్జీవనం చాలా అవసరం. అది కేవలం వారి పంచాయితీల ద్వారా సాధ్యమవ్వచ్చు మనం అనుకునే పంచాయితీ ప్రక్రియలను సంప్రదాయ పంచాయితీలతో అనుసంధానించక పోవటం మూలాన సాంస్కృతిక పునరుజ్జీవనానికి సరియైన ఆరంభం దొరకటం లేదు.

**బి) దేశీయ సమాజం :** అగారియా సమాజాలలోని ఈ పని, దేశీయ సమాజం మొత్తానికి గొప్ప అనుభవమవుతుంది. వారిలోనే గొప్ప నిష్ణాతులను కలిగి, వారి ప్రమాణాలను వారే నిర్ధేశించుకోగలిగి, వారి పరిజ్ఞాన ప్రావీణ్యత కలిగిన వారు ఈ భూమికే చెందుతారని చెప్పటం ఈ దేశీయ సమాజంలోని ఒక అంశానికి చెందిన లక్షణాలను నిర్వచించటమే. వృత్తికారుల సమీకరణానికి ప్రాతిపదిక తప్పకుండా వారి పరిజ్ఞానం, ప్రావీణ్యతేననే మన నమ్మకాన్ని అగారియ సమాజ అధ్యయనం ధృవపరుస్తుంది. ఇది జరిగినప్పుడే అతను ఆధునిక పారిశ్రామిక వ్యవస్థను ఎదిరించే ధైర్యాన్ని కూడగట్టుకొని, దేశీయ పారిశ్రామిక వ్యవస్థకు ఒక రూపాన్నిచ్చేందుకు ఉద్యుక్తుడవుతాడు.

అగారియాల లోహీకరణ అధ్యయనం, ప్రశంసలతో వెలిగే చారిత్రక పుటలను కలిగిన వృత్తికారుల క్రియాశీలతను పరిచయం చేస్తుంది. ఇదే అద్భుతశక్తికి, అవకాశాలకు మూలం అవుతుంది. ఇటువంటి క్రియాశీలతే ఈ ప్రపంచాన్ని మరింత కొత్తగా పున:సృష్టించే శక్తి కలిగి వుంటుంది. వృత్తికారుల క్రియాశీలత, లోకవిద్యలను వేటికవిగా విడిగా అవగాహన చేసుకోలేం. ఇలాంటి క్రియాశీలతే రైతులను, స్త్రీలను ఇంకా ఆదివాసీ సమాజం మొత్తాన్నీ, వృత్తికారులతో ఐక్యత సాధించే శక్తి కలిగి వుంటుంది.

**సి) జాతీయ సమాజం :** అగారియాలు తయారుచేసే ఉక్కు ఎంత శ్రేష్ఠమైనదంటే, దానిని చాలా ఎక్కువ ధర చెల్లించి మరీ దిగుమతి చేసుకుంటారని లోహశాస్త్రంలో పనిచేసే మా స్నేహితులు చెప్పారు. అందువలన, అగారియాల లోహ తయారీని ప్రోత్సహించినట్టయితే విదేశీ మారకాన్ని ఆదా చేసుకోవటంతో బాటుగా అగారియాలకు ఆర్థిక వెసులుబాటునీ కల్పిస్తుంది. అంతేకాకుండా అగారియాలలోని ప్రత్యేక నిపుణుల్ని గుర్తించి, వారి ద్వారా ప్రత్యేకమైన అధిక కర్బనంతో చేసిన వూట్జ్ అనే అద్భుతమైన ఉక్కు తయారికి ప్రయోగం చేయవచ్చు. లోహశాస్త్ర దృష్టితో ఇలాంటి ప్రయోగాలు చేయించుట చాలా ప్రధానమైన చర్య అవుతుంది. పైగా ఇది దేశీయ విద్య యొక్క ఆత్మగౌరవాన్ని, పేరు ప్రఖ్యాతులను పునరుద్ధరించడంలో బాగా సహాయపడుతుంది. పాలక వర్గాలలో ఈ పని చేయగలిగిన శక్తులు లేకపోవటం మూలాన ఆ లక్ష్యాలను సామాజిక ఉద్యమాలతోనే సిద్ధింప చేసుకోవాలి.

వుంటుంది. ఉదాహరణకు, ఒకటి, అగారియ జ్ఞానం వారి ప్రస్తుత జీవన పరిస్థితులను మార్చటంలో ఏ పాత్రను పోషిస్తుంది. ఏవిధంగా పోషిస్తుంది? రెండు, సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా 'దేశీయ సమాజ' ఉద్యమాలలో వాటికి వున్న విలువ ఏంటి? మూడు జాతీయ పారిశ్రామిక విధాన నేపథ్యంలో ఇటువంటి సాంకేతికత పాత్ర ఏమిటి? నాలుగు, అగారియాల గూర్చిన జ్ఞాన చర్చ ఎలా వారి తత్వ హోదాని పెంచి దానిని ఒక సామాజిక శక్తిగా మార్చగలదు? ఇప్పుడు సమాజంలో నూతన క్రియాశీలతను కలిగించటంలో సమస్యని ఈ ప్రశ్నల సహాయంతో అర్థం చేసుకుందాం.

**ఎ) అగారియ సమాజం :** అగారియాలకు వారు చాలా ప్రత్యేకమైన జ్ఞానవ్యవస్థ యొక్క ప్రావీణ్యులమని తెలుసు. ఇలా భావించడంలో అగారియ ఒక హోదానీ, గుర్తింపునీ గ్రహిస్తాడు. అంటరానితనం ఉన్నప్పటికీ తమ పరిజ్ఞానం యొక్క బలాన్ని తెలుసుకుంటాడు. వాస్తవానికి ఈ పరిజ్ఞానాన్ని ఎలా అసలైన శక్తిగా మార్చుకోవాలో అతనికి తెలియదు. మా పరిశోధనలో, ఈ భావనని ముఖ్య సూత్రమనే స్థాయికి తెచ్చాము. దాని ద్వారా అగారియాల పరిజ్ఞానం ఈ విశాల సమాజంలో అగారియాలను, వారి వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు ప్రాథమికంగా దోహద పడుతుంది. దీనికోసం, ముఖ్యంగా మూడు విషయాలకు ప్రాధాన్యతనిచ్చాము. ఒకటి, వారి సామాజిక పంచాయితీ యొక్క వ్యవస్థీకృత అభివృద్ధి, రెండు, వారి ఉత్పత్తులకు స్థానిక విపణి అభివృద్ధి, మూడు, వారి విశ్వాస వ్యవస్థల ద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనం.

ఉత్తరప్రదేశ్‌లోని సోన్‌భద్రాజిల్లాలో, నగ్వాన్ ప్రాంతంలో చిక్‌లిక్ గ్రామంలో 1993 సం॥ మే 30-31లో అగారియాల మొట్టమొదటి 'పంచాయితీ' జరిగింది. రెండవది, ఏప్రిల్ 10, 1994 సర్గూజా జిల్లాలోని పెండారి గ్రామంలో జరిగింది. రెండు పంచాయితీలలో కూడా సుమారు రెండు వందలమంది అగరియాలు చుట్టుప్రక్కల 30 కి.మీ. నుండి వచ్చి పాల్గొన్నారు. వీటిలో ప్రధానంగా వారి ఆర్థిక పరిస్థితుల ఉన్నతికి వారికి లోహ ప్రక్రియల మీద వున్న పట్టు ఎటువంటి పాత్ర పోషిస్తుందో చర్చించటం జరిగింది. ఇప్పటికీ వారి సమాజంలో కొద్దిగ కలిగిన వారి ముఖ్య ఆదాయ వనరులుగా వ్యవసాయం, సేవలు వున్నాయి. లోహీకరణ పని చేసే వారేమో ఊరికి దూరంగా పేదరికంతో, వారితోటి సమాజంలో కూడా పలుకుబడి లేకుండా వుంటారు. అందువలన వారి సమాజం మిగిలిన వాటికన్నా వ్యవసాయానికీ, విద్యకీ ఎక్కువ విలువనిచ్చినా, హోదా, గుర్తింపు, శాశ్వత ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకున్నపుడు లోహీకరణానికి కూడా అంతే విలువనిస్తారు.

వారి ఇనుప వస్తువులకు సంతలో మంచి ధర లభించినా, పోలీసులకు, అటవీ



ఆధారాలుగా చేసే ప్రయత్నాలు సజీవంగా వుంచబడ్డాయి. సరిగ్గా అదే సమయంలో Patriotic Peoples Science and Technology) (P.P.S.T) దేశభక్తియుత ప్రజా జ్ఞానాన్వేషణ అనే సంస్థకి సజీవ లోహ సంప్రదాయం మీద ప్రాజెక్ట్‌వర్క్ లభించింది. ప్రాజెక్టు ఈ లోహ పారిశ్రామిక సంప్రదాయాన్ని గురించి ఎన్నో ఆసక్తికర విషయాల్ని ముందుకు తెచ్చింది. తరువాత 1993లో ఐ.ఐ.టి బాంబేలో జరిగిన "భారతీయ సంప్రదాయ శాస్త్రాలు-సాంకేతికత"ల మీద జరిగిన మొదటిసమావేశ నేపథ్యం మాకు ఈ ప్రాజెక్ట్‌వర్క్‌ని వారణాశి నుండి నిర్వహించే అవకాశాన్ని కలిగించింది.

భారతీయ ఉక్కు పరిశ్రమ సుదీర్ఘ చరిత్ర కలిగినది. పురాతన-లోహ శాస్త్రం విశ్వవిద్యాలయాలలో చాలా చక్కగా విశదీకరించబడిన పాఠ్యాంశం. ఉక్కు తయారీ ఈ భూమిలో ఎన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించింది. డమాస్కస్ కత్తులు భారతీయ ఉక్కుతోనే చేయబడ్డాయి. ఈ సంప్రదాయాల్నే మనం అగారియాలలో సజీవంగా చూడగలుగుతున్నాము. చిక్కని అడవులలో పర్వత శ్రేణుల మధ్య, నగరాలు, పట్టణాలు, రహదారులకు దూరంగా, ప్రభుత్వ ప్రతినిధులు కూడా చేరుకోలేనటువంటి ప్రదేశమైన 'సర్గూజ' జిల్లాలోని చాలా ఇళ్ళలో ఎర్రని వెలుగులు చిమ్మే కరుగుతున్న ఇనుము ఇక్కడి బట్టీల నుండే మొదలవుతుందని తెలుసుకుంటాం. ఈ బట్టీలు సుమారు ఒక గజం ఎత్తు కలిగి ఒకటిన్నర అడుగు బాహ్యవ్యాసం కలిగి వుంటాయి. ఈ స్థూపాకారపు వింత పరికరం అడుగుభాగం విశాలంగా పైవైపున సన్నగా వుండి మధ్యలో 8-10 అంగుళాల వ్యాసంలో నిలువుగా వున్న రంధ్రాన్ని కలిగి వుంటుంది. దీనిని మట్టి, కొద్దిగా ఊక కలిపి తయారు చేస్తారు. దాని పై రంధ్రం గుండా ముడి ఇనుము, బొగ్గు పంపిస్తారు. వీరు ఈ బొగ్గును ఏరినటువంటి పుల్లలు, చెట్టు కొమ్మలను మండించడం ద్వారా చేస్తారు. ఈ బట్టీ అడుగుభాగంలో రెండు రంధ్రాలు ఒకదానికొకటి 100 డిగ్రీల దూరంలో నిలువుగా వున్న రంధ్రంతో కలుస్తాయి. దిగువనున్న రంధ్రాలలో ఒకదాని గుండా లోహపు తెట్టు బయటికి పంపబడుతుంది. రెండవ రంధ్రం గుండా వెదురు బొంగుతో అనుసంధానించబడిన ఒక పెద్ద తోలు తిత్తి ద్వారా అధిక వత్తిడి కలిగిన గాలిని పంపటం ద్వారా నిలువు రంధ్రాన్ని ఎక్కువ వేడిని జ్వలింపచేస్తారు. ఇలా ఒక మూడు గంటల ప్రక్రియ ముగిసిన తరువాత, అగారియా నిపుణుడు గాలి పంపే రంధ్రాన్ని తెరిచి పటకారు ద్వారా 3-4 కిలోల బరువైన ఎర్రగా మండుతున్న లోహాన్ని బయటికి తీస్తాడు. ఇలా మండి మెత్తబడిన లోహాన్ని సుత్తితో మోదటం ద్వారా వందశాతం స్వచ్ఛమైన ఇనుముని తయారు చేస్తారు. ఇది మెత్తగా సాగదీసేందుకు వీలుగా వుంటుంది. ఇది దుక్క ఇనుము కాదు. ఇందులో కర్బనం 0.03% వుంటుంది. ఈ ప్రక్రియ మొత్తం చూసేందుకు తేలికగా కనిపించినా, సరియైన సమతుల్యంతో, సమన్వయంతో చేసే కొన్ని మేలైన ప్రక్రియల సమాహారమవుతుంది. విశ్వవిద్యాయాలలో చేయబడిన ఇటువంటి ప్రతిరూపాలు ఫలితాల్ని ఇవ్వవలసి వుంది.

అగారియాలు ఈ విషయంలో గొప్ప పట్టు కలిగినవారు. వీరు ఎంతటి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారంటే మనం వేరే రకమైన బొగ్గును, ముడి ఇనుము వేరే చోటనుండి ఇచ్చి, వేరే ప్రదేశంలో వేరే వాతావరణంలో చేయమన్నా, ఒకటి రెండు ప్రయత్నాలలో రకరకాల పాళ్ళు ప్రయోగించటం ద్వారా చాలా మేలు రకమైన స్పాంజ్ ఇనుమును చేయగలుగుతారు. ఈ మొత్తం ప్రక్రియలో వీరిని గమనించినట్టయితే మనకి ఆశ్చర్యం కలగక మానదు. ఎందుకంటే వీరు ప్రతీసారీ కూడా ఏవిధమైన యంత్రసాయం కానీ, వాయుపీడన, ఉష్ణోగ్రతలను లెక్కించడంగానీ, పై నుండీ ఇనుము కరుగుదల దశని గమనించడంగానీ, ఇంకా కనీసం గడియారం వంక చూడటంకాని చేయకుండా దోషరహితమైన పనితనంతో ఫలితాన్ని రాబడతారు.

పుస్తక పరిజ్ఞానం ప్రకారం ఊట్జ్ అనే అధిక కర్బన ఉక్కును, చేతఇనుప ముక్కల్ని సేంద్రియ పదార్థాలతో కలిపి మూసలతో 48 గంటలు మండించడం ద్వారా తయారు చేస్తారు. లోహ శాస్త్ర సంప్రదాయాలలో ఈ రకమైన ఉక్కు తయారీ అత్యున్నత స్థాయిదిగా పరిగణించబడుతోంది. అగారియాలలో ఇప్పటికీ ఇటువంటి ఉక్కును తయారు చేయగలిగిన నిపుణులు వుండి, వాటిని చేస్తూ వుండే వుంటారు. విద్యావంతులకు కేవలం ఇది ఒక నిపుణతగానో లేక సజీవంగా వున్న ఆచరణగానో కనిపించినా, నిజానికి అది ఒక చారిత్రక, భౌగోళిక, సాంస్కృతిక, ఆర్థిక, విశ్వాస వ్యవస్థల సమగ్రరూపంగా వున్న పనిగా అగారియ సమాజంలో ఉంటుంది. బహుశా అగారియ సమాజం ఎన్నో ప్రతికూలతలకు ధీటుగా మనగలిగిందంటే దానికి బలమైన మూలాలు ఈ ఏకత్వం నుండే కలిగాయి అనవచ్చు.

అగారియాల వ్యక్తిగత జీవితంలో గానీ, సమాజంలోగానీ లోహం ప్రధాన పాత్రను పోషించినట్టు వారి మీద చేసిన పలు అధ్యయనాలు చెప్తాయి. ఈ లోహం, పుట్టుక నుండి పెళ్ళి వరకు జరిగే అన్ని ముఖ్యమైన సందర్భాలలో చాలా మౌలికమైన, సంప్రదాయబద్ధమైన పాత్రని కలిగి వున్నాయి. వారి పురాణాలు, వాస్తవ జీవనం, ఆర్థిక వ్యవహారాలు, ఇవన్నీ కూడా లోహం చుట్టూ ముడిపడి వున్నాయి. జ్ఞానానికి సమాజానికి మధ్య సంబంధాన్ని అవగతం చేసుకోవటానికి అటువంటి పరిస్థితుల్ని/ (సందర్భాలని) అర్థం చేసుకోవటం చాలా అవసరం. అలాంటి సమాజాలలో జ్ఞానరూపం ఏవిధంగా ఉంటుంది? సమాజ గతిశీలతలో దాని పాత్ర ఎలా వుంటుంది? అది ఒకవేళ అగారియ లేక మొత్తం సమాజానికే శక్తి మూలంగా అవుతుందా? అది ఆధునిక సమాజం విస్మరించిన జ్ఞాన స్వరూప అవకాశాలను కూడి వుంటుందా? ఆదివాసీ విద్య ఒక న్యాయమైన విమోచనా పరమైన జ్ఞానాన్ని కలిగి వుంటుందా? ఇంకా, లోకవిద్య కోణం ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం వెతికే మూలం అవుతుందా? ఇలా అనేకరకాల ప్రశ్నలకి మా పరిశోధన సమాధానం అవ్వాలని భావించాము. అయినప్పటికీ వీటికి సమాధానం వెతకబోయేముందు ఈ సమాజం, ఆధునిక సమాజంతో అగారియాల సంబంధాన్ని చూడటం ఉచితంగా వుంటుంది.



దేశబంధు చిత్తరంజన్ దాస్ మొదటిసారి గాంధీని కలిసి వచ్చినప్పుడు తన స్నేహితులతో గాంధీగారు 'ఇంద్రజాలాన్ని నమ్మారు కానీ తర్కాన్ని కాదు' అని చెప్పారు (డి.జి.టెండూల్కర్–మహాత్మ) అగారియాల ఇనుపలోహీకరణంలో అలాంటి ఇంద్రజాలమే అనిపిస్తుంది. అదే దృష్టిలో ఆధునిక విజ్ఞాన శాస్త్రాలు కూడా ఇంద్రజాలాన్ని నమ్మినా అది 'చేతబడి' మాత్రమే. కానీ గాంధీ మరియు అగారియాల ఇంద్రజాలం స్వచ్ఛమైనది, శుద్ధమైనది.

ఒక జ్ఞాన వ్యవస్థ యొక్క తర్కాన్ని వేరొక జ్ఞాన వ్యవస్థ తర్క దృక్కోణం ద్వారా ఎంత గ్రహిస్తామో చెప్పలేం. అయినా, బహుశా ఆ అవగాహనకి చెందిన ప్రశ్నలు నిశ్చలమైనవి కావనీ, క్రియాశీలమైనవనీ అనుకోవటం సహేతుకం కావచ్చు. ఆధునిక శాస్త్ర జ్ఞానతర్క చర్చలో ప్రధానమైన గందరగోళం ఎక్కడ వుంటుందంటే, దాని తర్కం సందర్భాతీతమని, జ్ఞానాతీతమని, విలువులకు అతీతమనీ అంతిమంగా సత్య సంబంధమైన అన్నిటికీ అతీతమనే వాదనలో వుంటుంది. ఆధునిక శాస్త్రం సృష్టించిన నిర్బంధ జ్ఞానాన్వేషణ, 'తార్కిక' పరిస్థితుల నుండి మనల్ని మనం విముక్తుల్ని చేసుకునేందుకు అగారియ జ్ఞానతర్క పరిధిలో చేసే తార్కికవాద ప్రక్రియ దోహదపడుతుంది.

**డి) సత్తాకవాదం :** విలువలు, జ్ఞానం తర్కం మీద ఇంతకు ముందు జరిగిన చర్చ, సత్తాకవాద విషయాలను నిర్వచించుకోవటంలో సహాయపడుతుంది. వర్తమాన శక్తిరూపాలు, అధికార నమూనాలు వాస్తవికత, విలువాతీత సంపూర్ణ జ్ఞానం, దాని సర్వస్వతంత్ర తర్కంతో కలసి సంభవించివుంటే, అప్పుడు మనిషి మీద మనిషి ఆధిపత్యం లేని శక్తి రూపాలని మరియు మౌలిక వాస్తవికతను అగారియాల జ్ఞాన స్రవంతులు ముందుకు తీసుకురాగలవా? లోకవిద్య సత్తాకవాదం మౌలిక అస్థిత్వాల యొక్క అధిక్రమాన్ని అంగీకరించని కారణాన సామాజిక అధిక్రమాన్ని కూడా అంగీకరించదు. మనం రాజకీయేతర సమాజాలలోని సామాజిక నిర్మాణం ప్రజాసంస్థలను చూసినట్టయితే ఈ భావనల వెనక వున్న వాస్తవికత స్పష్టమవుతుంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం ఆధునిక విద్యలో చర్చలోకి రానీయకుండా చేయబడినటువంటి సామాజిక వ్యవస్థ, సామాజిక అధికారములవంటి ఆలోచనలను సామాజిక గౌరవంతో ముందుకు తేవటంలో లోకవిద్య చేస్తున్న వాదనకు అగారియాల పరిజ్ఞానం విశ్వసనీయతనిస్తుంది. సమాజంలోని భిన్న జ్ఞాన స్రవంతుల సమానత, స్వయంప్రతిపత్తి మీద ఆధారపడ్డ రాజకీయేతర అధికార ఆలోచనా విధానం ఇదే.

## 3. సామాజిక క్రియాశీలత

దోపిడీకి వ్యతిరేకంగా సమాజంలో నూతన క్రియాశీలతను కలిగించేందుకు న్యాయశక్తులను సమీకరించే దృష్టికోణంలో అగారియ, వారిజ్ఞానం, వారిజ్ఞానం మీద మన అధ్యయనాల పాత్ర ఏమిటి? ఈ ప్రశ్నని మనం అనేక స్థాయిల్లో అర్థం చేసుకోవలసి

అంటే మనం దానికి ఎలా స్పందిస్తాం. మరి ఈ అవగాహనని మానవ ఔచిత్యం అని భావించాలా? లేక ఒక జాతి ప్రత్యేకతకు చెందిన పరిమిత సామర్థ్యం లేదా క్రియగా భావించాలా? లేక, ఇది ఒక జాతి స్వయం ప్రతిపత్తిని, క్రియాశీలతను అర్థం చేసుకోవటం ద్వారా సరియైన మానవ కార్యాల అవగాహనకు స్పష్టమైన సరికొత్త దారులు తెరుస్తుందా? ఈ ప్రశ్నలకు సమాధానం, ఓ జ్ఞాన స్వరూపం సరళ, సంపూర్ణమైన ఉనికి కలిగి ఉందా? అక్కడ వున్న వివిధ సమాజాలలోని జ్ఞాన స్రవంతులకు అనుగుణంగా రూపాన్ని పొందుతుందా, అనే వాటికి సంబంధించి ఉంటుంది.

**సి) తర్కం :** అగారియ జ్ఞానానికి సంబంధించిన తర్కం ముమ్మాటికీ వేరుగా వుంటుంది. మనం రామ్‌సుందర్ లోహీకరణ పనిలో అది చూశాము. అతను ముతకలోహం, బొగ్గు యొక్క కొలతలు, పరస్పర పరిమాణాలు గురించి ఎలా నిర్ధారించాడో తెలియదు. అయినా మూలపదార్థ మార్పు ద్వారా సరుకు నాణ్యత, రకాలలో మార్పు కల్పించినా అతను ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైనవన్నీ చేసి, వాటి పరస్పర పరిమాణాల మార్పును ప్రభావితంచేసి సఫలీకృతుడయ్యాడు. దీనికి మూడుగంటల సమయం పట్టింది. అతని తమ్ముళ్ళు, మేనల్లుళ్ళు కొలిమితిత్తి మీద సాయం చేస్తుండగా అతను దూరంనుండీ కొలిమి నుండీ వచ్చే పొగను, మంట రంగును, ద్రవలోహం బయటకు స్రవించే వేగాన్ని, ఇంకా చాలా విషయాలను పరిశీలిస్తూ, కొలిమి తిత్తి ద్వారా ఎంతగాలిని పంపాలో, బొగ్గు ఎంత కలపవల్సి వస్తుందో, మరికొంత లోహం ఏ పరిమాణంలో చేర్చవలసి వుంటుందో, అనేవి ఎప్పటికప్పుడు చూసి నిర్ధారిస్తున్నాడు. 1993లోనే, ఐఐటి, ముంబాయిలో 'భారతీయ సంప్రదాయ శాస్త్రాలు మరియు సాంకేతకత' మొదటి సభలో శ్రీరామ్ సుందర్‌గారి బృందం ఈ ప్రక్రియను మరలా విజయవంతం చేయడంలో కృతకృత్యులయ్యారు. ముంబాయి వంటి మహానగరంలో కలపబొగ్గు దొరకటం చాలా కష్టమైంది. ఇరుగుపొరుగుల నుండి సేకరించిన బొగ్గు తక్కువ నాణ్యత కలిగి వుంది. ఇది అగారియాలకు చాలా ఇబ్బంది కలిగించింది. రామ్ సుందర్ వేరు వేరు పరిమాణాల మార్పు ద్వారా ఆ లోహీకరణ ప్రక్రియను విజయవంతంగా ప్రదర్శించారు.

ముడిసరుకు నుండి వస్తు ఉత్పత్తి వరకూ చేసే అన్ని పనుల క్రమమూ, పాటించవలసిన ప్రమాణాలూ, ఆ నిపుణుల ప్రయోగాలలో, మెరుగులలో, చేసే మార్పులలో వాడే హేతుబద్ధ వాదనలూ, ఇవన్నీ కూడా ఒకదానిలో ఒకటి పెనవేసుకొని అనేక బంధనాలవుతాయి. ఇటువంటి బంధనాల అల్లికల క్రియాశీలతే జ్ఞాన తర్కంగా పిలవబడుతుంది. ఏవిధంగా అయితే మానవుల స్థానాన్ని యంత్రాలతో భర్తీ చేయలేమో, అదేవిధంగా గణితం, గణన యంత్రాల (కంప్యూటర్) భాషతో జ్ఞాన తర్కాన్ని పూర్తిగా భర్తీ చేయలేం.



అగారియాల జీవనోపాధికి ముఖ్యమైనవి, వ్యవసాయం, వ్యవసాయ పనిముట్ల మరమ్మత్తు, నిర్వహణ, ఇనుప పనిముట్లు పోతపోయటం, రకరకాల ఆకృతులలో వాటిని మలచటం, పశుసంపద మరియు అటవీ ఉత్పత్తుల సేకరణ చిరుజంతువుల వేట సంబంధమైనవి మొదలైనవి. వారు సంపాదించగలిగిన మొత్తం ఎంత వుంటుందంటే, అదివారి ఏ జీవనావసరాన్నీ పూర్తిగా తీర్చలేదు. వీరు గ్రామాలకి దూరంగా 2, 3 నుండి 10, 12 ఇళ్ళల్లో ఉంటారు. కాని గ్రామస్థులు కూడా వీరిని అంటరాని వారుగా చూస్తారు. వీరిలోని నిపుణులకు మాత్రం స్థానిక సమాజంలో కొద్ది గుర్తింపు వున్నా వీరు చాలాసార్లు వేరే వారిళ్ళలో వేతనం లేకుండా పనిచేయవలసి వస్తుంది. అగారియాలు చేసే లోహ సంబంధపనులు చట్టవ్యతిరేకమైనవని చెప్పి భయపెట్టి లబ్ది పొందే అవకాశాన్ని అటవీ రక్షకులకు, పోలీసులకు అటవీచట్టాలు, ఖనిజ చట్టాలు కల్పిస్తాయి. స్వాతంత్ర్యానంతరం అగారియాల లోహ కార్యకలాపాల్ని ఆపేందుకు ప్రభుత్వం ప్రచారాల్ని నిర్వహించింది. ఈ ప్రచారాలలో భాగంగా చాలామంది అగారియాలు పోలీసు చర్యలు, ఖైదు వంటి బాధలు పడ్డారు. ఇటువంటి చర్యలకు వారి బీదరికం, బలహీనత్వం తోడై వారిలో మరింత భీతిని కలిగించాయి. మేము వీటిని బహిర్గతం చేద్దామని ప్రయత్నించినపుడు వారి నుండి మాకు అది 'జరిగిపోయిన విషయమ'నే మూకుమ్మడి సమాధానం వచ్చింది. బట్టీలలో పనిచేస్తున్న వారు కూడా ఇదే సమాధానం ఇచ్చారు. వారి అంటరానితనం మూలంగా పెద్ద ఆదివాసీ సమాజం నుండి మద్దతు పొందలేక పోయేవారు. ఇక ఆధునిక ప్రపంచంలోని వారైతే, కొన్నిచోట్ల బట్టీలలో ఇనుము కరిగించేవారు త్వరలో చనిపోతారని దానికి ఎంతోకాలం పట్టదని అనుకునేవారు. పురాతత్వ శాస్త్రవేత్తలు, లోహశాస్త్రకారులు, విశ్వవిద్యాలయ ఆచార్యులు ఈ మొత్తం ప్రక్రియను ఒక గొప్ప సంప్రదాయానికి అవశేషంగా చూడటం ద్వారా, వారి నిపుణతలో శాస్త్ర స్థాయిని గుర్తించటంలో విఫలమై, వారిని కేవలం నైపుణ్యం కలిగిన శ్రామికుడిగా మించి చూడరు. వీరు అగారియాల కన్నా లోహ తయారీ గురించి తమకు ఎక్కువ తెలుసుననుకుంటారు. బహుశ, ఎందుకంటే వారు తయారీ గురించి వ్రాయగలరు, అగారియాలు రాయలేరు గనుక. స్వార్థాపేక్ష లేని రాజకీయనాయకులు కూడా ఈ విశ్వవిద్యాలయాల దృష్టికోణంతో ప్రభావిత మవుతున్నారు. ఆధునిక శాస్త్రం ద్వారా అగారియాల సమాజాన్ని పరివర్తన చేయాలనుకునే సామాజిక కార్యకర్తలు కూడా అగారియాల జ్ఞానాన్ని సమాజానికి ఉపయోగించే శక్తిగా చూడకుండా, కేవలం, కాలానుగుణంగా అంతరించిపోయే ఒక గొప్ప సంప్రదాయానికి అవశేషంగా మాత్రమే చూస్తున్నారు. అలా వీరివద్ద కూడా అగారియాలకు ఆశలేకుండా పోయింది. గాంధీ తాత్వికత ద్వారా ప్రేరేపించబడిన దృష్టికోణమే అటువంటి విశ్లేషణకు శోధనకు ప్రారంభాన్ని అందించి ఈ సమాజంలో క్రియాశీలతను కలిగిస్తుంది.

# 2. జ్ఞాన రూపం/ఆకృతి

విశ్వవిద్యాలయాలలోని ఆచార్యులు అగారియాల జ్ఞానానికి ఆ హోదా ఇచ్చేందుకు సిద్ధంగా వుండరు. ఎందుకంటే వారి జ్ఞానం పాలకవర్గ విలువలతో నిండి విస్తరించిన జ్ఞానం. ఇక్కడ అగారియాల నైపుణ్యానికి దక్కవలసినంత హోదా మర్యాద దక్కదు. లోకవిద్య దృక్పథం ఇందులో వున్న క్రమానుగతమైన అసత్యవాదాన్ని గుర్తించి, దానిలో అగారియాల జ్ఞాన వాస్తవికత మీద వున్న దుమ్మును తొలిగిస్తుంది. వ్యాసంలోని ఈ భాగం దానిని వివరించే ప్రయత్నంలో వాటి ప్రధాన లక్షణాలు వాటి ప్రాముఖ్యతను చెప్తుంది.

జ్ఞాన వ్యవస్థ యొక్క నిర్మాణాన్ని దానిలో వున్న విలువల ద్వారా, దాని జ్ఞాన విస్తృతి ద్వారా ఇంకా అస్థిత్వ నిబద్ధతల ద్వారా అర్థం చేసుకుందాం. ఈ అవగాహన, లోకవిద్య దృక్పథం మరియు ఆధునిక శాస్త్ర తత్వవివేచనల మేళవింపు ద్వారా జరుగుతుంది. అయితే అవే అంతిమ సత్యాలుగానో, అవగాహన గానో కాకుండా, ఈనాటి సైద్ధాంతిక కార్యక్రమానికి అవసరమైన విశ్లేషణాత్మక సాధనంగా చెప్పబడింది.

**ఎ) విలువ :** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సర్గూజా జిల్లాలోని వార్డుఫ్‌నగర్‌లోని పెండారి నుండి ఒక అగారియా కుటుంబం (ఇద్దరు అన్నదమ్ములు-రామ్‌పుత్తర్, శ్రీరామ్ సుందర్ మరియు పిల్లలు) ద్వారా అక్టోబరు 1993లో వారణాశిలోని గాంధియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టడీస్‌లో నిర్వహించబడిన స్వదేశీ విజ్ఞాన్ కార్యశాలలో వారి లోహ తయారి విధానం మీద విజయవంతమైన ప్రదర్శన ఇవ్వబడింది. ఆ భట్టీలను వేలాదిమంది ప్రజలు మూడు రోజులు వీక్షించారు. ఇది ఆధునిక విద్యా సంస్థలలో జరిగిన మొట్టమొదటి స్వదేశీ పరిజ్ఞాన లోహ తయారీ ప్రదర్శన. దీనికోసం వారి ప్రధాన నిపుణుడు శ్రీరామ్ సుందర్ ఒక కొత్త ధోవతీని ధరించి పనిని ప్రారంభించే ముందు కోడిని బలి ఇస్తాడు. అతను ఈ ఆచార ఉల్లంఘనలో రాజీకీ ఎంత మాత్రం ఒప్పుకోడు. ఇటువంటి గాంధేయవాద సంస్థలో కోడిని బలి ఇవ్వటమనే చర్య ఆ సంఘటనకు ముందు ఆతర్వాత చాలినంత వివాదానికి అవకాశాన్నిచ్చింది. మా లోకవిద్య పనిలో భాగంగా మేము కలిసిన చాలామంది అగారియా నిపుణుల్లో ఎవ్వరూ వారి జ్ఞాన వ్యవస్థల మీద పట్టు ఇచ్చిన విలువలు నమ్మకాల నుండీ విడివడడానికి సిద్ధంగా ఉండరు. సామాజిక చరిత్ర కారులు వీటిని తరచూ మూఢ నమ్మకాలుగానే చూశారు. ఒక వేళ దానికి హేతుబద్ధతని కల్పించినా అది కేవలం వారి సామాజిక భద్రతలో ఒక అవసరాన్ని తీర్చుకోవడం కోసమే చేశారు. ఇటువంటి సంప్రదాయాలను ఈ మహా సమాజం అర్థం చేసుకునే పద్ధతులు అతి బలహీనమైనవేకాక, అవి ఆధునిక శాస్త్ర మతాతీత విలువల పేరున ఒక వికారమైనదిగా, అసత్యమైనవిగా లోకవిద్య వాదిస్తుంది.



జ్ఞానం ఎప్పుడూ కూడా విలువలతో నిండినది. ఏ జ్ఞాన విభాగ అభివృద్ధికి నిర్దిష్ట పరిస్థితులను కల్పించే విలువలు ఉంటాయో అవి వాటి అంతర్గత విలువలు కూడా అవుతాయి. ఎట్లాంటి యాదృచ్ఛిక, స్వయంచోదిత, స్వయం ప్రతిపత్తి కార్యమైన ఒకే రకమైన అంతర్గత, బహిర్గత విలువలను కలిగి ఉంటాయి. ఎలా అయితే మానవుడు పర్యావరణంలో నిరంతరంగా సంఘర్షణ సాగిస్తాడో, తనను పర్యావరణం నుండే వేరుగా భావించుకోడో అలానే వారి జ్ఞాన వ్యవస్థలు వారు కూర్చుకునే, కూర్చుకున్న విలువల నుండి విడదీయరానివి. ఒకవేళ మనం విడదీసే ప్రయత్నం చేసినట్టయితే మనకు లభించేది కేవలం ఆ జ్ఞాన వ్యవస్థ యొక్క మిధ్యా చిత్రమే. ఇటువంటి అసత్య భావనే, జ్ఞానాన్ని పూర్తిగా యాంత్రికతలోనికి మార్చగలమనే భావనకి ఊపిరిపోస్తుంది.

అగారియాలే వారి లోహ సామర్థ్యాన్ని వారి విలువలు సమాజం, సంప్రదాయాలు, నమ్మకాల నుండి వేరుగా చూడనప్పుడు మనం అగారియ యొక్క జ్ఞాన రూపాల్ని చూసే క్రమంలో వారి స్వంత జ్ఞానాన్ని నిరాకరించినా, వారి జ్ఞాన ఆలోచనా పద్ధతుల్ని తప్పని అనుకున్నా ఖచ్చితంగా సత్యదూరమై తప్పుల భ్రమలో కలిసిపోవలసి వుంటుంది.

**బి) జ్ఞాన కాండము / జ్ఞాన స్వరూపము / జ్ఞానాంగము :** జ్ఞానం గురించి దానిలోని స్వయంప్రతిపత్తి కలిగిన స్రవంతులు స్వతంత్ర దృక్పథాన్ని కలిగి వుంటాయి. ముడి లోహం దాని స్వచ్ఛత గురించి, వివిధ చెట్ల నుండి లభించే కర్ర బొగ్గు రకాల గురించి, బట్టీల పింగాణీ లక్షణాల గురించి, ఉష్ణ విధానాల గురించి, కొలిమి తిత్తి కార్యగతి గురించి, ఎవరు ఏ సైద్ధాంతిక వర్గాల ద్వారా తెలుసుకుంటారు? ఒక అగారియ తాను ఏవిధంగా చేస్తాడో తప్పక తెలుసుకుంటాడు. ఆధునిక శాస్త్రం ఆలోచించిన, ఆదేశించిన జ్ఞాన వర్గాలు మరియు జ్ఞాన విషయాలు అన్నీ జ్ఞాన వ్యవస్థలకీ ఆమోదయోగ్యంగా ఉండాలని ఏ కారణంగానూ నమ్మలేం.

ఆధునిక వైద్యశాస్త్ర సైద్ధాంతిక వర్గాలు ఆయుర్వేదంలోని వర్గాలకు పూర్తిగా వేరుగా వుంటాయని మనందరికీ తెలుసు. వ్యాధి లక్షణ పరీక్షలకు ఆయుర్వేద వైద్యుని దృష్టిలో ఏ అర్థం వుండనట్టే. ఆధునిక వైద్యం వాత-పిత్త-కఫమనే వాటిని అర్థం చేసుకోలేదు. బహుశా అలాంటి పరిస్థితే లోహశాస్త్ర ఆచార్యునికి, అగారియాకు మధ్య వుండవచ్చు.

ఏ సమాజం మరియు సాంకేతిక జ్ఞానం మధ్య వుండే సంబంధం ఏమిటనేది ఆవశ్యకమైన విషయమవుతుంది. అగారియాలు రెండు మూడు వేల సంవత్సరాల నుండి లోహీకరణం చేస్తున్నారని, అప్పటి సమాజంలోవారు లోహంతో ఒక ప్రత్యేక అనుబంధాన్ని ఏర్పరచుకున్నారనీ, ఆ బంధం వారి జ్ఞానంలో ఒక భాగమనీ, మరి ఏ ఇతర సమాజంకానీ, సమూహంకానీ, వ్యక్తికానీ, అనతికాలంలో ఇటువంటి అవగాహనకు రాలేదనీ ఎవరైనా